కేంద్రాల పరిశీలన

కడప నగరంలోని పలు పోలింగ్ బూత్‌లను నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్‌చంద్ పరిశీలించారు. సోమవారం ఎర్రబ్రిడి, సాయి పేట స్కూల్, రూక వారి పల్లి, పాత కడప, గౌస్ నగర్ స్కూల్, నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూల్, అంధుల పాఠశాలల్లో పోలింగ్ ప్రక్రియలను పరిశీలించారు. – కడప కార్పొరేషన్



గట్టి బందోబస్తు

చెన్నూరు 72వ పోలింగ్ కేంద్రంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. మధ్యాహ్నం కమలాపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి పోలింగ్ కేంద్రంలోకి వచ్చారు. ఈ క్రమంలో పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు వాదనలకు దిగారు. దీంతో కేంద్ర బలగాలు ఇరు పార్టీల వారిని అక్కడ నుంచి పంపించివేశారు. చెన్నూరు, ఓబులంపల్లి, కొండపేట, ఉప్పరపల్లితోపాటు పలు గ్రామాల్లో పోలీసు భద్రతను పెంచారు. – చెన్నూరు



రాత్రి 9.30 వరకూ..

వల్లూరు మండలంలోని పైడికాలువ, అంబవరం, పెద్దపుత్త గ్రామాల్లో ఉదయం కొద్దిసేపు ఈవీఎంలు పని చేయక పోవడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. పైడికాలువ, సీతోరుపల్లె పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 7. 30 గంటలకు ముగిసింది. కాగా అంబవరం పోలింగ్ స్టేషన్‌లో సుమారు రాత్రి 9.30 గంటల వరకు పోలింగ్ జరిగింది. గాలులు వీచడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోగా సుమారు గంటకు పైగా చార్జింగ్ లైట్ల వెలుతురులో పోలింగ్ నిర్వహించారు. – వల్లూరు



ఓటేసిన నేతలు

ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి తన స్వగ్రామమైన మండలం లోని దుగ్గాయపల్లెలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కులను వినియోగించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డి తన స్వగ్రామమైన పెద్దపుత్తలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. – వల్లూరు



మల్లికార్జునరెడ్డి



రాజోలు వీరారెడ్డి

నందిమండలంలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



పోలింగ్ ప్రశాంతం

- 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- పోలీసు బందోబస్తు నడుమ సజావుగా ఎన్నికలు

కమలాపురం : కమలాపురం నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 251 పోలింగ్ బూత్‌లలో అసెంబ్లీ, లోక్ సభ స్థానాలకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు.

■ చిన్నపుత్తలో పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను సెట్ చేసుకోవడంలో కొంత ఇబ్బంది జరగడంతో పోలింగ్ 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభం అయింది. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 6 గంటలకే ఓటర్లు బారులు తీరారు. స్థానిక అప్పాయపల్లెలోని 27, 29, 30 పోలింగ్ కేంద్రాల్లో వందల కొద్ది ఓటర్లు రావడంతో క్యూ లైన్ రైలును తలపించింది. ఓటర్లు భారీగా రావడంతో నియోజకవర్గంలో మొదటి రెండు గంటలు ఓటింగ్ మందకొడిగా సాగినప్పటికీ తర్వాత పుంజుకుంది. ఉదయం 9 గంటలకు 12.08 శాతం, 11గంటలకు 25.87శాతం, మధ్యాహ్నం 1గంటకు 46.47 శాతం, 3గంటలకు 61.67శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటలకు 75.16శాతం పోలింగ్ నమోదు కాగా 6 గంటలకు 80 శాతంకు పైగా పోలింగ్ నమోదు అయింది.

సాయంత్రం 6 గంటలు దాటినా పోలింగ్:

■ పెద్దచెప్పలిలోని రెండు పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత కూడా పోలింగ్ జరిగింది. ఈవీఎం కొంత సేపు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యం అయింది. దీంతో ఓటర్లు సాయంత్రం 6గంటలకు కూడా వచ్చారు. అక్కడ భారీ క్యూ లైన్లు నిలిచాయి. వారంతా రాత్రి 8గంటల వరకు ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు

కమలాపురం అసెంబ్లీ బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి కమలాపురం పట్టణ పరిధిలోని కె.అప్పాయపల్లెలోని 27వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి మాచిరెడ్డిపల్లెలోని 99వ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి కోగటంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ నాయకుడు సాయినాథశర్మ రామాపురంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి: మండలంలోని 19 గ్రామపంచాయితీల్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల అధికారులు మండలంలో 35,733 ఓటర్లకు గాను 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఉదయం నుంచి బారులుతీరారు. మమ్ము సిద్దుపల్లె-155, గుర్రాల చింతలపల్లె-182, పెండ్లిమర్రి-183 పోలింగ్ కేంద్రాలలో ఉదయం గంట పాటు ఈవీఎంలు మొరాయించాయి.

■ పాతసంగటిపల్లె పోలింగ్ కేంద్రంలో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ జరిగింది. పాతసంగటిపల్లె గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకున్నది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా కడప రూరల్ సిఐ నాగరాజు, ఎస్ఐ హరి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందో బస్తు చేపట్టారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె: వీరపునాయునిపల్లె మండలంలో ఎన్ని కలు స్వల్ప సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో మధ్యా హ్నం సమయంలో ఓటర్లు తక్కువగా కనిపించారు. సాయంత్రం 4గంటలనుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. 6గంటల వరకు క్యూలో ఉన్న వారందరికి ఓటు హక్కు వినియోగించుకొనేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మండల వ్యాప్తంగా దాదాపు 90 శాతం ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా తలపనూరులో 93.7శాతం పోలయ్యాయని అధికారులు తెలిపారు.

చెన్నూరులో..

చెన్నూరు : చెన్నూరు మండల వ్యాప్తంగా 36 కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఆరు గంటలకే చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరారు.

■ చెన్నూరులో పోలింగ్ సరళిని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పరిశీలించారు. మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను సీఐ పార్థసారథి. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ. తహసీల్దార్ ఎస్.ప్రకాష్ బాబు పరిశీలించారు. మండల వ్యాప్తంగా 36 పోలింగ్ కేంద్రాల్లో 70 నుంచి 75 శాతం ఓట్లు నమోదు అయినటు అధికారులు తెలియజేశారు.



పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

ఎన్నికల తీరుపై ఆరా

కమలాపురం: మండల పరిధిలోని కోగటం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు రమేష్ భారతి, సత్యేంద్రసింగ్ నెహ్రా పరిశీలించారు. సోమవారం వారు కోగటం చేరుకుని పోలింగ్ సరళిపై ఆరా తీశారు. పోలీస్, పోలింగ్ అధికారులతో ఓటింగ్ జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్, ఎన్నికల సిబ్బందికి సూచించారు. నియోజకవర్గ నోడల్ అధికారి, డీఎస్పీ సుధాకర్, సీఐ రామక్రిష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డిలు గ్రామంలో కట్టు దిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.



కోగటంలోని పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ గురించి ఆరా తీస్తున్న ఎన్నికల అబ్జర్వర్లు



కడప నగరంలోని నాగరాజుపేట పోలింగ్ బూత్ వద్ద ఓటు వేసేందుకు తరలివచ్చిన ఓటర్లు

కడపలో పోటెత్తిన ఓటర్లు



పాత రెడ్‌క్రాస్ బిల్డింగ్ వెనుకనున్న పోలింగ్ కేంద్రం వద్ద వైద్యసిబ్బంది

కడప కార్పొరేషన్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కడప అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచే ప్రజలు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగర శివార్లలోని రామాంజనేయపురంలో తెల్లవారుజామున 6 గంటలకే ఓటర్లు పోలింగ్ బూత్‌లకు వెళ్లగా పోలీసులు వారిని 7గంటలకు రావాలని వెనక్కి పంపించారు. ఓటింగ్ ప్రారంభం కాగానే పెద్ద సంఖ్యలో ప్రజలు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా ఓటు వేసేందుకు జనం వచ్చారు. వృద్ధులు, చిన్నపిల్లల తల్లులు, వికలాంగులకు ఎన్నికల సిబ్బంది సాయంగా ఉండి వారితో ఓటు వేయించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు.

– ఉదయం 9 గంటలకు 9.67 శాతం, 11 గంటలకు 20.68 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 37.26 శాతం, 3 గంటలకు 51.26 శాతం, 5 గంటలకు 60.12 శాతం పోలింగ్ నమోదైంది.

– వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ సీఎం సోదరుడు అహ్మద్ బాషాలు వేర్వేరుగా పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఓటింగ్ సరళిని పరిశీలించారు.



కడప గాంధీనగర్ స్కూల్ వద్ద ..



కమలాపురం: ఓటర్లకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



పెండ్లిమర్రి: గొందిపల్లెలో ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలు



వీరపునాయునిపల్లె: ఉరుటూరులో క్యూలో వేచిఉన్న ఓటర్లు



కమలాపురం: పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ప్రజలు



పెండ్లిమర్రి: తుమ్మలూరు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



కడప కార్పొరేషన్: శ్రీ వాణి విద్యాలయం వద్ద సాయంత్రం 5 గంటలకు...



కడప కార్పొరేషన్: గాంధీనగర్ హైస్కూల్ వద్ద..



చింతకొమ్మదిన్నె: నాగిరెడ్డిపల్లెలో బారులు తీరిన ఓటర్లు



వల్లూరు : సీ కొత్తపల్లె పోలింగ్ కేంద్రంలో ఓటర్ల క్యూ



వల్లూరు : పెద్ద లేబాకలో బారులు తీరిన ఓటర్లు

ఓటెత్తిన చైతన్యం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు చైతన్యం చూపారు. మండుటెండలను లెక్కచేయక వృద్ధులు, వికలాంగులు, నడవలేనివారు ఓటు వేసేందుకు సహాయకుల సాయంతో తరలివచ్చారు. ఇక చంటి బిడ్డల తల్లులు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు.



కడప కార్పొరేషన్: వృద్ధ మహిళకు సాయపడుతున్న ఎన్నికల సిబ్బంది



కమలాపురం: నడవలేని వ్యక్తిని ఓటు వేసేందుకు తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు



కడప సెవెన్‌రోడ్స్: కడప నగరంలో చంటిబిడ్డతో ఓటు వేసేందుకు వస్తున్న మహిళ



కమలాపురం: వీల్‌చైర్‌లో వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న కుటుంబీకులు



పెండ్లిమర్రి: నందిమండలంలో పోలింగ్ కేంద్రం వద్ద చంటిబిడ్డతో తల్లి



కడప సెవెన్‌రోడ్స్: కడపలో వీల్‌చైర్‌లో వృద్ధుడిని తీసుకువస్తున్న దృశ్యం